PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసేవ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 02 | గురువారం 02, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

గుంటూరు, ఏప్రిల్ 1 : ఎన్.టి.ఆర్ భరోసా పించన్లను జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ బుధవారం గుండారావు పేట స్వర్ణ వార్డు పరిధిలో పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పేదల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏ విధంగా అందుతున్నాయని ఆరా తీసారు. మంచంపైన ఉన్న దివ్యాంగురాలు మనస్వినికి, దుగ్గిపోగు సలోమి, యేసయ్య, సలికినేటి ప్రేమ కుమార్ లతో వీధిలోని అందరికీ పంపిణీ చేశారు.

## కార్యకర్త కుటుంబానికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అండ

దర్శి, ఏప్రిల్ 1 : దొనకొండ మండలం, ఆరవల్లి పాడు గ్రామం లో రామడుగు గురుబ్రహ్మాచారి ఆక్సిడెంట్ కారణం గా మరణించగా... నామినీ భార్య రామడుగు పుల్లమ్మ ను నిన్న సాయంత్రం పరామర్శించి టిడిపి కేంద్ర కార్యాలయం నుండి మంజూరు కాబడిన 5లక్షల రూపాయల ప్రమాద భీమా అందజేసిన దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని... ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

### ఏపికి అమరావతే

# ఏకైక రాజధాని

- ఎవరూ అంగుళం కూడా కదల్చలేరు
- పార్లమెంటులో బిల్లుపై స్పందించిన సీఎం
- చేనేతలకు అండగా దండగా ప్రజా ప్రభుత్వం
- రాష్ట్రంలో 5 చోట్ల హ్యాండ్లూమ్ క్లస్టర్ల ఏర్పాటు
- సుపరిపాలనా మహాయజ్ఞాన్ని అడ్డుకుంటే సహించేది లేదు
- రాష్ట్రంలో కొందరు చేసేవి హిట్ అండ్ రన్ నేర రాజకీయాలు
- నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు



2లో

### ఇరాన్‌పై 800 సార్లు

## యుద్ధ విమానాల దాడి

- 16వేలకు పైగా బాంబులు వేసిన ఫైటర్లు
- వెల్లడించిన ఇజ్రాయిల్ మిలిటరీ శాఖ


న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 : దాదాపు నెల రోజులకు పైగా ఇరాన్, దాని మిత్ర దేశాలపై అమెరికా సహకారంతో ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ దాడులకు సంబంధించిన వివరాలను తాజాగా ఐడీఎఫ్ పంచుకుంది. యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 800 సార్లు తమ యుద్ధ విమానాలు ఇరాన్ పైకి దూసుకెళ్లాయని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ ఫైటర్‌జెట్లు 16వేలకు పైగా బాంబులను జారవిడిచినట్లు తెలిపింది. ఇరాన్ ప్రముఖ నాయకులు, మిలిటరీ కమాండర్లు, హెడ్‌క్వార్టర్లు, అణు స్థావరాలు, ఆయుధ తయారీ కేంద్రాలు, బాలిస్టిక్ క్షిపణి లాంచర్లు, ఎయిర్ డిఫెన్స్

2లో

### అమరావతి ఆంధ్రుల

## ఆత్మగౌరవానికి ప్రతీక

- రాజధానిపై ఉన్న సందిగ్ధతకు ఇక తెరపడినట్లే
- ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు హర్షం



అమరావతి, ఏప్రిల్ 1 : లోక్ సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు తెరపడిందన్నారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయని సోషల్ మీడియా ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు. ప్రజా రాజధాని అమరావతి


2లో

## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం

- పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు








ఒంటిమిట్ట, ఏప్రిల్ 1 : ఆంధ్రప్రదేశ్ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం బుధవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు, తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ వేడుక అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా సాగింది. ఈ దివ్య కల్యాణ మహోత్సవం కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విద్యుత్ దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా

2లో

### అమరావతి బిల్లుకు

## లోక్‌సభ ఆమోదం

- సభలో బిల్లు ప్రవేశ పెట్టిన నిత్యానంద రాయ్
- చర్చలో పాల్గొన్న 11 పార్టీల ఎంపిలు
- ఏకగ్రీవంగా ఆమోదించిన సభ
- వైకాపా సభ్యుల వాకౌట్



న్యూఢిల్లీ,ఏప్రిల్1 : ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. తెదేపా, భాజపా, జనసేన, కాంగ్రెస్, వైకాపా, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలుచర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. లోక్‌సభలో ఆమోదం పొందిన అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. గురువారం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ దీన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మొదలు దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. అమరావతి

2లో

### ఐదుకోట్ల ఆంధ్రులు

## గర్వించే రోజు

- అమరావతికి లోక్‌సభ ఆమోదంపై లోకేశ్ ట్వీట్



అమరావతి, ఏప్రిల్ 1 : రాజధాని అమరావతి ప్రాంతంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ లోక్ సభ ఆమోదం తెలపడం తో సందడి మొదలైంది. వైసీపీ మినహా సభలోని అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికే

2లో

### చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా

## ప్రభుత్వం నిర్ణయం

- ఉచిత విద్యుత్‌తో తీరనున్న కష్టాలు
- ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పోస్ట్



అమరావతి, ఏప్రిల్ 1 : ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభిం చింది. ఈ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉపశమనం కలిగించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ లను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు

2లో

## అదృశ్యమైన మహిళ దారుణ హత్య


- అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

చిత్తూరు, ఏప్రిల్ 1 : పెద్దపంజాని మండల కేంద్రానికి చెందిన చంద్రమ్మ(35) అనే మహిళ దారుణ హత్యకు గురైంది. చంద్రమ్మ రెండు రోజుల నుంచి కనిపించడం లేదని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి మహిళ కోసం గాలించగా.. పలమనేరు రూరల్ మండలం జగమర్ల అటవీ ప్రాంతంలో చంద్రమ్మ మృతదేహం

2లో

## చేనేతరంగానికి ఉచిత విద్యుత్

- ఇంటింటా కరపత్రాలు పంచిన మంత్రి అనిత



అనకాపల్లి, ఏప్రిల్ 1 : పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటించారు. బుధవారం ఉదయం నక్కపల్లి చేరుకున్న మంత్రికి మహిళ లు ఘన స్వాగతం పలికారు. అనంతరం నక్కపల్లిలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. నేతన్న జీవితాల్లో సరికొత్త వెలుగులంటూ కరపత్రాలు పంచుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా అందిస్తున్నామంటూ చేనేత కార్మికులకు తెలియజేశారు. నక్కపల్లిలో చేనేత కార్మికులతో మాట్లాడిన హోంమంత్రి.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికురాలితో కలిసి హోంమంత్రి అనిత మగ్గం నేశారు. ఆ కార్మికురాలి వద్ద చీరను కొనుగోలు చేశారు. కరెంట్ బిల్లు భారాన్ని తగ్గించి చేనేత కార్మికులకు మెరుగైన ఆదాయం కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం బోదుగలం సమీపంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ముఖ్యమంత్రి

2లో

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# ఏపికి అమరావతే ఏకైక రాజధాని

ఒంగోలుబ్యూరో/నెల్లూరు, ఏప్రిల్ 1: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇక అమరావతే ఏకైక రాజధాని అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎవరూ అంగుళం కూడా రాజధానిని కదల్చలేరని ఆయన అన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి... ప్రజావేదిక సభలో ప్రసంగించారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని.. లోక్‌సభలో చట్టబద్ధత బిల్లుకు ఆమోదం పొందటం ఆంధ్రులకు దక్కిన గౌరవమని సీఎం అన్నారు. బిల్లు ఆమోదంతో అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని తెలిపారు. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి.. ఈ బిల్లుకు మద్దతు పలికిన పార్టీలకు రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేశారు. గత పాలకులు మూడు ముక్కలాటతో విధ్వంసం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆక్షేపించారు. రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం పెడితే కనీసం శాసనసభ సమావేశాలకు కూడా ఆ పార్టీ హాజరు కాలేదన్నారు. రాజధాని ప్రాంతాన్ని స్మశానమని, ఏడారి అని, ముంపు ప్రాంతమని ఎగతాళి చేసి ఆనందించారని సీఎం ఆరోపించారు.

**సంక్షేమానికి పెద్దపీట**

ప్రతీ నెలా మొదటి తేదీన పేదల సేవలో ద్వారా పెద్ద ఎత్తున సంక్షేమం చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు అంతా పేదల సేవలో ఉంటున్నామని తెలిపారు. ప్రతీ నెలా రూ.2,750 కోట్లను పెన్షన్ల కోసం వ్యయం చేస్తున్న ప్రభుత్వం ఏపీనే అని సీఎం వివరించారు. పొరుగున తమిళనాడులో కేవలం రూ. వెయ్యి మాత్రమే పెన్షన్ గా ఇస్తున్నారని అన్నారు. ప్రజలపై ఉన్న అభిమానం తోనే పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాల్ని చేయగలుగుతున్నామని సీఎం వివరించారు. గత ఏడాది జూన్ లో తల్లికి వందనం కింద ఆర్ధిక సహకారం అందించామని.. ఈ ఏడాది జూన్ లోనూ తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. దీపం 2.0 కింద ఏడాదికి 3 ఉచిత సిలెండర్లను ఇస్తున్నామని త్వరలోనే ప్రతీ ఇంటికీ పైప్ ద్వారా గ్యాస్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. దీని కోసం ఏడాదికి రూ.2400 సబ్సిడిని కూడా వినియోగదారుల ఖాతాల్లో వేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్వాన్సుగా రూ.1300 కోట్లను ఇచ్చిందని గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. 25 వేల కుటుంబాల్ని దత్తత తీసుకునేందుకు అదానీ ట్రస్టు కూడా ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు.

**జువ్వలదిన్నెపై దుష్ప్రచారం**

ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు పాతచెరువుకు సోమశిల కాలువ నుంచి నీటిని తరలించేందుకు రూ.34 కోట్లతో పనులు చేపడతామని దీనిపై తక్షణం ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఏడాది అక్టోబరు నాటికి చెరువును నింపుతామని భరోసా ఇచ్చారు. నీటి భద్రత కోసం స్థానిక వింజమూరు ప్రజలు వేసిన ఒక్క అడుగుకు ప్రజా ప్రభుత్వం వంద అడుగులు ముందుకు వేసి తోడుగా నిలబడుతుందన్నారు. రూ.70 లక్షల వ్యయంతో చెరువును పునరుద్దరణకు తీసుకున్న చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. నీటి సంరక్షణ కోసం ప్రజలు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందని .. రామాయపట్నం పోర్టు, దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ సెంటర్ తో పాటు రక్షణ పరికరాలు, మానవ రహిత విమానాలు తయారవుతాయని .. ఇఫ్కో సెజ్ లో ఏర్పాటు కానున్న సౌర ఫలకాల తయారీ సహా వేర్వేరు పరిశ్రమల ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని 2018 లోనే కేంద్రానికి లేఖ రాసి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేసినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రూ.285 కోట్లతో దీని నిర్మాణం చేపట్టామని.. దీనిని వక్రీకరించి కొందరు హిట్ అండ్ రన్ నేరాల రాజకీయం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. 2019-24 మధ్య జరిగిన అరాచక, విధ్వంస పాలన కొనసాగిందని అలాంటి వ్యక్తిని తన జీవితంలో చూడలేదని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎవరూ మత్స్యకారులకు అన్యాయం చేసే పరిస్థితి ఉండదన్నారు. తమిళనాడు నుంచి వచ్చే మత్స్యకారులు ఎవరూ మన జలాల్లో చేపల వేట చేయకుండా నిఘా పెట్టాలని నెల్లూరు, తిరుపతి కలెక్టర్లను సీఎం వేదిక నుంచి ఆదేశించారు.

**నేతన్నలకు వెన్నుదన్నుగా ఉచిత విద్యుత్**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఇవాల్టి నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. 93 వేల చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకూ, 11,488 పవర్ లూమ్ లకు 500 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్ అందిస్తామని తెలిపారు. దీని కోసం మొత్తం 153 కోట్లను వ్యయం చేస్తున్నామని.. ఉచిత విద్యుత్ పథకం వల్ల ఒక్కో చేనేత కుటుంబానికి వేల రూపాయల మేర ఆదా అవుతుందన్నారు. నేతన్న సంక్షేమానికి.. వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. చేనేతల సంక్షేమం కోసం రూ.5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేశామని.. 55 ఏళ్లకే పెన్షన్ కూడా అందిస్తున్నట్టు తెలిపారు.

# ఐదుకోట్ల ఆంధ్రులు గర్వించే రోజు

ఓటేశాయి. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించే చరిత్రాత్మక రోజు ఇదంటూ సంతోషం వ్యక్తం చేశారు. 'నా రాష్ట్రం ఆంధప్రదేశ్- నా రాజధాని అమరావతి అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చరిత్రాత్మకమైన రోజుకు దేశ పార్లమెంట్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఒకే రాష్ట్రం- ఒకే రాజధాని నినాదంతో అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఆంధప్రదేశ్ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్ధత కల్పించే అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. అమరావతి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష. అమరావతి విజయం.. ఆంధప్రదేశ్ ప్రజల విజయం. ఇది రైతుల త్యాగాలకు దక్కిన దైవ ఆశీస్సులు. శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితం.

# అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈరోజు లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని సీఎం పేర్కొన్నారు. రైతుల త్యాగానికి, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇదన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయన్నారు. అమరావతి ఇక అజేయం.. అజరామరం అని అన్నారు సీఎం. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతామని స్పష్టం చేశారు. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఆంధప్రదేశ్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# చేనేతరంగానికి ఉచిత విద్యుత్

నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి అనిత పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని చెబుతున్నారు. లోకేశ్ పాదయాత్రలో వారి బాధలు గుర్తించారని చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు.


# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. అమరావతి బిల్లుపై చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు పాల్గొన్నారు. చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అమరావతి రైతుల త్యాగం అపారమైందని పలువురు ఎంపిలు అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే పలువురు ఎంపిలు తెలిపారు.

# చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం

ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని నిపుణులు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ తన సందేశంలో గతాన్ని కూడా గుర్తు చేసుకున్నారు. 2017లో నేతన్నలు తమ సమస్యలు వివరించినప్పుడు తనకు తీవ్రంగా బాధ కలిగిందని తెలిపారు. అప్పటినుంచే చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు. వారంలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని ఇచ్చిన పిలుపు యువతలో మంచి స్పందన తెచ్చిందని పేర్కొన్నారు. అలాగే నివార్ తుపాను సమయంలో వెంకటగిరి ప్రాంతంలో చేనేత మగ్గాలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసి బాధపడ్డానని, అప్పుడు ఇచ్చిన భరోసాను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత 21 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందబోతున్న ప్రతి చేనేత కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం



వెలిగిపోయింది. వేలాది మంది భక్తులు ఈ అపురూప ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకుతరలివచ్చారు. రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. పండితు లు సంప్రదాయబద్ధంగా కల్యాణ ఘట్టాన్ని నిర్వహించి, భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే ఈ కల్యాణ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కల్యాణ వేడుక భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచింది. ఈ వేడుకలో చంద్రబాబు, భువనేశ్వరి దంపతులతో పాటు మనవడు నారా దేవాన్ష్ కూడా పాల్గొన్నాడు.

# ఇరాన్‌పై 800 సార్లు యుద్ధ విమానాల దాడి

వ్యవస్థలను ధ్వంసం చేశాం. యుద్ధం మొదలైన నాటినుంచి 4వేల లక్ష్యాలపై 10వేలకు పైగా దాడులు చేశాం. దాదాపు 16వేల బాంబులను జారవిడిచాం. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన 2వేల మందికి పైగా సైనికులు, కమాండర్లు హతమయ్యారు. కేవలం 40 సెకన్లలోనే 40 మందికి పైగా సీనియర్ అధికారులను అంతమొందించాం అని ఐడీఎఫ్ వెల్లడించింది. మరో 5వేల కొత్త టార్గెట్లను కూడా గుర్తించినట్లు తెలిపింది. ఇరాన్, దాని అనుబంధ గ్రూప్‌లు తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాయని, వాటిని అడ్డుకోవడమే తమ లక్ష్యమని ఐడీఎఫ్ పునరుద్ఘాటించింది. మరోవైపు అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా యుద్ధంపై స్పందించింది. ఇరాన్‌లోని భూగర్భ లక్ష్యాలను కూడా ఛేదించినట్లు వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను తాజాగా విడుదల చేసింది.

# అదృశ్యమైన మహిళ దారుణ హత్య

లభ్యమైంది. నగదు లావాదేవీలు కారణంగా ఈ హత్య జరిగినట్లు బంధువులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా గత కొన్నేళ్లుగా భర్తకు దూరంగా ఉంటోంది చంద్రమ్మ. పెద్దపంజానిలో టైలరింగ్ పని చేస్తూ చిట్టీల వ్యాపార లావాదేవీలు కొనసాగించేది. చంద్రమ్మ కనబడడం లేదని ఆమె బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారణలో ఆమె హత్య విషయం వెలుగులోకి వచ్చింది. చంద్రమ్మ హత్య స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.


# మాధవరంలో ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ

**- రాష్ట్ర స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు**



సిద్ధవటం ( ప్రజా సీమ ) : సిద్ధవటం మండలం మాధవరం గ్రామపంచాయతీ మాధవరం గ్రామంలో బుధవారం ఉదయం తెల్లవారకముందే పేదలకు ఎన్టీఆర్ వితంతు వికలాంగులు పింఛన్ భరోసా కార్యక్రమంలో రాష్ట్ర స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు దేశంలో ఎక్కడ లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వికలాంగులకు 6000, డయాలసిస్ పేషెంట్లకు 10000, వితంతువులకు 4000 పంచడం గర్వించదగ్గ విషయమని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని రాష్ట్ర రాజధాని అమరావతి ఎంతో డెవలప్మెంట్ జరుగుతుందని వారన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోసం అహర్నిశలు పెట్టుబడుల కోసం చంద్రబాబు నాయుడు గారు , నారా లోకేష్ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డెవలప్ కావాలని అహర్నిశలు కష్టపడుతున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి నాగూర్ బషీర్ భాష , బూత్ కన్వీనర్, మాల రామకృష్ణ , షేక్ ఖాదర్ బాషా, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమం, సామాజిక భద్రత ప్రభుత్వ లక్ష్యం



పుల్లంపేట,మేజర్ న్యూస్; సంక్షేమం సామాజిక భద్రత ప్రభుత్వ లక్ష్యమని, ఆపదలో ఉన్న అభాగ్యులను ఆదుకోవడం లో కూటమి ప్రభుత్వం ముందుంటుందని టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి తెలియజేశారు. బుధవారం పుల్లంపేట మండలం, టీ కమ్మపల్లి కి చెందిన ఎందుకూరి వసంతమ్మ కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.45,700/- విలువైన చెక్కును వారి నివాసం వద్ద ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ గారు మాట్లాడుతూ "అవసరంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం మా ప్రభుత్వం బాధ్యత. ప్రజలు ఆరోగ్య సమస్యలు లేదా అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బంది పడకుండా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తున్నాము. ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకొని వాటికి తక్షణ పరిష్కారం చూపించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల కష్టకాలంలో ప్రభుత్వం వారికి తోడుగా నిలబడుతుంది. అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ వారి భారం తగ్గించే ప్రయత్నం చేస్తున్నాము. ప్రతి కుటుంబానికి న్యాయం జరుగేలా కృషి చేయడం కూటమి ప్రభుత్వ సంకల్పం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజంపేటలో పెన్షన్ల పంపిణీ

### పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇన్-చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు





రాజంపేట( ప్రజా సీమ) రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ?ఈరోజు ఉదయం రాజంపేట టౌన్ సాతుపల్లి (13వ వార్డు) లో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల కష్టాలను గుర్తించి, పెన్షన్ మొత్తాన్ని పెంచి నేరుగా ఇంటికే అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి దార్శనికతతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పాలన సాగుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చమర్తి జగన్మోహన్ రాజు గారితో పాటు ఏఎంసీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య , టౌన్ ప్రెసిడెంట్ దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, సీనియర్ నాయకులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు , సింగిల్ విండో మెంబర్ పరశురాం,యువ నాయకులు ఆర్ సతీష్ , బూత్ కన్వీనర్ జడ శివకుమార్, కో క్లస్టర్ కట్ట సునీల్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ భరోసా మా బాధ్యత

### - ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్





పోరుమామిళ్ల (ప్రజా సీమ) : బద్వేలు నియోజకవర్గం, పోరుమామిళ్ళ మండలం, పోరుమామిళ్ళ పంచాయతీ 5వ వార్డు ఉద్దికట్టలో నిర్వహించిన ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి జరుగుతోందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దకే సేవలు అందించడం కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుళాపురం రాజశేఖర్, యువనాయకులు చెరుకూరి రవికుమార్, పోరుమామిళ్ళ మండల టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెంద్రాయుడు, మాజీ రంగసముద్రం సర్పంచ్ నడిపి వెంకట సుబ్బయ్యా,చిన్న వెంకటసుబ్బయ్య, చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి, కల్లూరు దుగ్గిరెడ్డి, ,రహమతుల్లా మొగల్, అరవ శ్రీనివాసరెడ్డి, బిజి వేముల చంద్ర, మాచుపల్లి కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాళ్లపల్లి గిరి, గాజులపల్లి రవి,కోడూరు లక్ష్మీనారాయణ, రామయ్య, నరసయ్య, వెంకటసుబ్బయ్య, ప్రసాదు, గులాం గౌస్, పీరా, కమల్ భాష, చాంద్ బాషా, మొగల్ జిలాని, మొగల్ పెద్ద రసూల్, షరీఫ్, సుబ్బారాయుడు యాదవ్,తుపాకుల ప్రసాద్,గురుప్రసాద్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,మహేష్,ఉప్పత్తి సుబ్బారెడ్డి,అన్నుడురు వెంకతసుబ్బారెడ్డి,కోటపాటి పెంచాలయ్యా,దేవినేని వెంకట సుబ్బారెడ్డి, క్రిష్ణ ,షేక్ రఫీ, నాయబ్,రఫీ, అన్నపురెడ్డి వెంకటసుబ్బయ్య, ఆఫీజ్, గాజుల వెంకటసుబ్బయ్య, బాలచంద్ర, పుల్లయ్య, నగిరి రమణయ్య, రాజేష్ , సాయికుమార్ , సుధాకర్, వలి,ధర్మవరపు సుబ్బయ్య, గోవిందాయపల్లి బాలు,చెన్నకేశవ నాయుడు, అనిల్,గోపాల్, సందీప్ పగిడి,కోనేటి కేశవ, ప్రభు, మొగల్ జిలాని,బొజ్జ ఇఇచిన్నబాబు,చిన్నప్ప, కలవకూరి సురేంద్ర,పెద్దఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేడుకగా సీతారామ కళ్యాణం





పుల్లంపేట (ప్రజా సీమ) : పుల్లంపేట మండల పరిధిలోని అనంతసముద్రం పంచాయతీ పాపక్కగారి పల్లె గ్రామంలో మంగళవారం అత్యంత వేడుకగా సీతారామ కళ్యాణం వేడుకలను ఇండ్లూరి కుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ కోదండరామ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన ఈ వేడుకలలో పెద్ద ఎత్తున మహిళా భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకించారు. కళ్యాణ వేడుకలలో పాల్గొన్న భక్తులకు ఇండ్లూరి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వామివారికి గ్రామోత్సవ కార్యక్రమంను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాపక్కగారి పల్లి కొత్తపల్లి, పోదలోపల్లి, దళితవాడ గ్రామ ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకుని వేడుకలను జయప్రదం చేశారు.

# పెన్షన్ భరోసా కాదు బాధ్యత

### - మీ ఆశీర్వాదాలే మాకు శ్రీరామరక్ష

### - అభాగ్యులకు అపన్న హస్తం అందించడంలో కూటమి ప్రభుత్వం ముందడుగు







చిట్వేల్- ( ప్రజా సీమ) :వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందించే పెన్షన్ వారికి భరోసా కాదని అది పాలకుల బాధ్యత అని రాష్ట్ర టిడిపి సాంస్కృత విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. బుధవారం నాగవరం పంచాయితీ లో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పధకం లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సచివాలయ అధికారులతో కలిసి నాగవరం పంచాయతీ నందు లబ్ది దారుల ఇంటి దగ్గరకు వెళ్లి పెన్షన్ ప్రోగ్రామ్ లో టీడీపి రాష్ట్ర సంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన లబ్ధిదారులతో వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ఫంక్షన్ తో పాటు వారికి మరింత సహాయ సహకారాలు అందించేలా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాయకుడు పెన్షన్ పంపిణీ సమయం లో పెన్షన్ అందించడంతోపాటు వారికి ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకోవాలని, అధికారులు కూడా నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొంటూ ఉండడం వలన ప్రజా సమస్యలను సులువుగా తెలుసుకోవచ్చని, అలాగే భవిష్యత్తులో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఒక అవగాహన వస్తుందని, పెన్షన్ లబ్ధిదారులు ఒకటవ తారీకు తెల్లవారుజామునే ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ అందుకుంటున్నారని, మంచి ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తుందని అందుకే ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి తో పాటు ప్రజా సంక్షేమం పెద్ద ఎత్తున అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ టీచర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు



పోరుమామిళ్ల (ప్రజా సీమ) : బద్వేలు నియోజకవర్గం, పోరుమామిళ్ల మండలం, పోరుమామిళ్ళ టౌన్ వాస్తవ్యులు పొట్టిగారి వెంకటేశ్వర్లు రిటైర్డ్ టీచర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బుధవారం మృతుని సతీమణి శ్రీమతి రమాదేవి ని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ అపార నష్టాన్ని భరించే ధైర్యం, మనోబలం వారికి కలగాలని దేవుని ప్రార్థిస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుళాపురం రాజశేఖర్, యువనాయకులు చెరుకూరి రవికుమార్, పోరుమామిళ్ళ మండల టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెంద్రాయుడు, మాజీ రంగసముద్రం సర్పంచ్ నడిపి వెంకట సుబ్బయ్యా,చిన్న వెంకటసుబ్బయ్య, చంద్రగిరి ప్రహ్లోద రెడ్డి, కల్లూరు దుగ్గిరెడ్డి, ,రహమతుల్లా మొగల్, అరవ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం





పుల్లంపేట,(ప్రజా సీమ) : పుల్లంపేట మండలం లోని అప్పయ్యరాజుపేట గ్రామ పంచాయతీలోని సర్పంచ్ గా, వార్డ్ సభ్యులుగా ఐదు సంవత్సరాలు పదవికాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సర్పంచు వార్డు సభ్యులకు పుల్లంపేట ఎంపీడీవో జయశ్రీ , ఉప సర్పంచ్ సయ్యద్ ముస్తాక్ ఆధ్వర్యంలో సన్మాన అభినందన సభ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా ప్రజల చేత ఎన్నుకోబడి ఐదేళ్ల పదవిని విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, పదవి ముగిసిన ప్రజాసేవలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పదవి అన్నది అలంకారము మాత్రమే అని ప్రజాసేవ చేసే నాయకులకు పదవులతో పనిలేదనీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, పంచాయతీ సెక్రటరీ ఎలిజబతమ్మ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సత్వరమే పరిష్కారించండి

### - జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: మండల పరిధిలో నెలకొన్న ఆయా ప్రజా సమస్యలపై సత్వరమే పరిష్కారించండి అని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సభాభవనంలో ఎంపిడిఓ కుళాయమ్మ అధ్యక్షతన మండల స్థాయి సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు తమ శాఖల పరమైన నివేదికలను చదివి వినిపించారు. అలాగే ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, భారతీ లు ఆయా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వీటిని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు కూడా తమ గ్రామాల్లో నెలకొని ఉన్న వివిధ సమస్యలపై దృష్టి సారించి పరిష్కార మార్గం చూపాలని కోరారు. దీంతో జడ్పీటీసీ, ఎంపిడిఓ లు వెంటనే పరిష్కార మార్గం చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# ఐఆర్ఆర్ కేసును కొట్టేసిన ఏసీబీ కోర్టు

## సీఎం చంద్రబాబుకు క్లీన్‌చిట్



ఏపీ బ్యూరో,(ప్రజా సీమ) : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చేసిన ఫిర్యాదుతో ఈ కేసు నమోదైంది. 2014-19 మధ్య టీడీపీ హయాంలో అమరావతి రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ రూపకల్పనలో అక్రమాలు జరిగాయని, తమ వారికి లబ్ధి చేకూర్చేలా డిజైన్ మార్చారని ఆయన తన ఫిర్యాదులో ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టిన సీఐడీ అప్పట్లో చంద్రబాబు, నారాయణ, లోకేశ్‌లను నిందితులుగా చేర్చుతూ కేసు నమోదు చేసింది. అయితే, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఈ కేసు దర్యాప్తును సమీక్షించిన సీఐడీ, ఇందులో ఎలాంటి అక్రమాలు జరగలేదని నిర్ధారణకు వచ్చింది. ఆరోపణలకు తగిన ఆధారాలు లభించలేదని పేర్కొంటూ, 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్' (వాస్తవ దోషం) కింద కేసును మూసివేయాలని కోరుతూ ఏసీబీ కోర్టులో క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేసింది. సీఐడీ నివేదికను వ్యతిరేకిస్తూ, తన వాదనలు వినాలని కోరుతూ ఫిర్యాదుదారుడైన ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఆళ్ల పిటిషన్‌లో సరైన కారణాలు లేవని పేర్కొంటూ దానిని కొట్టివేసింది. అనంతరం సీఐడీ క్లోజర్ రిపోర్ట్‌ను ఆమోదిస్తూ కేసును మూసివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని, చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి గతంలో హైకోర్టును కూడా ఆశ్రయించారు. అయితే, ఆయన దాఖలు చేసిన పిటిషన్లకు విచారణార్హత లేదని స్పష్టం చేస్తూ హైకోర్టు వాటిని కొట్టివేసింది. తాజాగా ఏసీబీ కోర్టు తీర్పుతో చంద్రబాబుతో పాటు ఇతరులకు ఈ కేసులో క్లీన్‌చిట్ లభించినట్లయింది.

# పి ఎం ఇంటర్న్ షిప్ పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్



మదనపల్లి (ప్రజా సీమ) : భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పీఎం ఇంటర్న్‌సిటీ స్కీం ఫేస్ త్రి కి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో పనిచేసే అవకాశం పొందడమే కాకుండా, ప్రాక్టికల్ అనుభవం కూడా పొందగలరు. ఈ ఇంటర్న్‌షిప్ కాలం 6 నుండి 9 నెలలు ఉండగా, ఎంపికైన వారికి నెలకు సుమారు 9,000 వరకు స్టైపెండ్ అందించబడుతుంది. అదనంగా, పిఎంబిపి జే వై మరియు పీఎం ఎస్బి వై ఇన్సూరెన్స్ సదుపాయాలు కూడా కల్పించబడతాయి.

**అర్హతలు:**

వయస్సు: 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలి

విద్యార్హతలు: 10వ తరగతి, 12వ తరగతి, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బిఎస్సి / బీకాం / బి ఏ / బి పి జి తదితరులు

కుటుంబ వార్షిక ఆదాయం ?12 లక్షల లోపు ఉండాలి.

**అర్హత లేనివారు:**

ఐటిఐ/ఐటీఎం ట్రైనర్లు సి ఏ/ఎంబిబిఎస్/పి హెచ్ డి పి హెచ్ డి వంటి ఉన్నత విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులు లేదా పూర్తి సమయ ఉద్యోగంలో ఉన్నవారు ఈ పథకం ద్వారా యువతకు నైపుణ్యాలు పెంపొందించుకోవడంతో పాటు, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకునే మంచి అవకాశం లభిస్తుందని తెలిపారు.

**అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు:**

మరిన్ని వివరాల కోసం సంబంధిత కోఆర్డినేటర్లను సంప్రదించాలని సూచించారు.

రాయచోటి : 9550104260, 9177143181

మదనపల్లె : 6301612761, 9553202509

తంబళ్లపల్లె : 9741432931 , 9618655759

పీలేరు : 7799587687

అందువల్ల అన్నమయ్య జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున పిలుపునిచ్చారు.

# నకిలీ విలేఖరులకు చెక్

## - క్యూఆర్ కోడ్ "ప్రెస్" స్టిక్కర్లను ఆవిష్కరించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లి,(ప్రజా సీమ) : నకిలీ విలేఖరుల అడ్డుకట్టకు జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని నిజమైన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక 'ప్రెస్' స్టిక్కర్లను సిద్ధం చేయించి, బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కీలక అంశాలను వెల్లడించారు. "జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సమన్వయంతో ఈ ప్రెస్ స్టిక్కర్లను రూపొందించాం. స్టిక్కర్ పై విలేఖరి అక్రిడిటేషన్ నెంబర్, వాహన నెంబర్ స్పష్టంగా కనిపిస్తాయి. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే సదరు ప్రతినిధి పేరు, సంస్థ, హోదా, చిరునామా మరియు కలెక్టర్ జారీ చేసిన అక్రిడిటేషన్ నెంబర్ స్పష్టంగా కనిపిస్తాయన్నారు. ఈ స్టిక్కర్ల ద్వారా నిజమైన విలేఖరులెవరో, నకిలీలెవరో పోలీసులకు మరియు ప్రజలకు సులభంగా అర్థమవుతుందనీ, మొదటి విడత అక్రిడిటేషన్లు ఉన్న వారికి స్టిక్కర్లు నేడు పంపిణీ చేశాం. రెండో విడతలో అక్రిడిటేషన్లు పొందనున్న మిగిలిన వారికి కూడా అందజేస్తామని స్పష్టం చేశారు. పోలీసులకు అనుమానం వస్తే స్టిక్కర్ స్కాన్ చేసి వివరాలు సరిచూసుకుంటారు. ఎవరైనా నకిలీ క్యూఆర్ కోడ్ ఉపయోగిస్తున్నట్లు తేలితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ శాఖ అనుమతి లేకుండా ఇటువంటి స్టిక్కర్లను ఎవరైనా సొంతంగా ముద్రించినా లేదా విక్రయించినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. తమ సమస్యను గుర్తించి, త్వరితగతిన స్పందించి ఈ వినూత్న వ్యవస్థను తీసుకువచ్చినందుకు జిల్లా ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎస్పీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం వల్ల వృత్తిపరమైన విలువలు పెరుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి, ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతానికి రాటకొండ మధుబాబు కృషి అద్వితీయం

## - కొనియాడిన ఆర్.జె.వెంకటేష్,తెదేపా నేతలు

## - పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు





మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ బలోపేతానికి రాటకొండ మధుబాబు కృషి అమోఘమని ఆ పార్టీ రాజంపేట పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.బుధవారం నిమ్మనపల్లి కూడలిలో గల టిడిపి కార్యాలయంలో పార్టీ శ్రేణుల సమక్షంలో మధుబాబు పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శాలువాలు,పూలమాలతో ఘనంగా సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్.జె వెంకటేష్ మాట్లాడుతూ రాటకొండ మధుబాబు కరుడుగట్టిన తెలుగుదేశం వాది అన్నారు.వైసిపి పాలనలో టిడిపి నాయకుల తంబళ్లపల్లి నియోజకవర్గం పర్యటనలో భాగంగా చోటుచేసుకున్న ఘర్షణలో మధుబాబు తీవ్రంగా గాయపడ్డారని,అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుడిలా వైసిపి అరాచకాలపై పోరాడిన ఏకైక నాయకుడని కొనియాడారు.ఆయన సమర్థతను గుర్తించి పార్టీ అధిష్టానం తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిందని తెలిపారు.అనంతరం గురునారాయణ ఆచారి మాట్లాడుతూ రాటకొండ మధుబాబుకు చిన్నతనం నుండి టిడిపి అంటే అంతులేని అభిమానమన్నారు.పార్టీ ఆవిర్భావం కాకముందు నుండే తామంతా స్వర్గీయ నందమూరి తారకరామారావు అభిమానులమని గుర్తు చేశారు.నిరంతరం పార్టీ అభ్యున్నతి,కార్యకర్తల శ్రేయస్సు కోసం పరితపించే మధుబాబు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం రాటకొండ మధుబాబు మాట్లాడుతూ తనపై అభిమానంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. వైకాపా అరాచక పాలనపై అలుపెరుగని పోరాటానికి తమపై అనేక అక్రమ కేసులు బనాయించారన్నారు.పార్టీలో తన ఎదుగుదలకు ఆర్.జె.వెంకటేష్,నాయకుల సంపూర్ణ సహకారం మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో పూల మురళి,ఒంటికొండ వెంకటేష్,మల్లికార్జున,పెరవళి మధు,బాలాజీ,డాక్టర్ యమలా సుదర్శనం,గుండాల మనోహర్,భారతి,ఉషారాణిలు పాల్గొన్నారు.

# మా కుటుంబంపై సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ ఆశీస్సులు ఉండాలి

## - ఈనెల 8,9న జరిగే నా కుమార్తె వివాహానికి హాజరు కావాలి

## - టిడిపి సీనియర్ నేత జి.వి.నాయుడు పిలుపు




మదనపల్లె (ప్రజా సీమ) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు ఆశీస్సులు మా కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని మదనపల్లి నియోజకవర్గం,పొన్నేటిపాళ్యం పంచాయతీకి చెందిన గూని వెంకటరమణ నాయుడు (జి.వి.నాయుడు) కోరారు.బుధవారం ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ,స్వర్గీయ నందమూరి తారక రామారావు,నందమూరి బాలకృష్ణ అంటే తనకి అంతులేని అభిమానమని,ఆ అభిమానంతోనే ఈనెల 9వ తేదీన జరిగే నా జ్యేష్ఠ కుమార్తె నాగమల్లిక,నరసింహులు నాయుడుల వివాహ ఆహ్వాన పత్రికపైన స్వర్గీయ ఎన్టీఆర్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు,నందమూరి బాలకృష్ణ,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఫోటోలను ముద్రించడం జరిగిందన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పుంగనూరులో జరిగిన అల్లర్లలో తనపై అక్రమ కేసులు బనాయించి 69 రోజులు జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా గత శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశానని గుర్తుచేశారు.అధిష్టానం ఇప్పటి వరకు తనకు ఎటువంటి నామినేటెడ్ పదవి కేటాయించలేదని,అందుకు తనకు ఎటువంటి అసంతృప్తి లేదన్నారు.పార్టీ కోసం పని చేస్తే అధిష్టానం తప్పకుండా న్యాయం చేస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు.తన కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి లోకేష్ బాబులకు ఆహ్వాన పత్రిక అందజేస్తానాని వారు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదిస్తే తనకు అదే గొప్ప బహుమానమన్నారు. అదేవిధంగా మదనపల్లి పట్టణం పాత బైపాస్ రోడ్డు ఆర్ఆర్ కళ్యాణ మండపం నందు ఈనెల 8వ తేదీ బుధవారం రాత్రి రెసెప్షన్,9వ తేది గురువారం జరిగే ముహూర్తానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు,నందమూరి అభిమానులు,శ్రేయోభిలాషులు,బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.సమయాభావం వల్ల అందరికీ వివాహ ఆహ్వాన పత్రిక అందించలేకపోయానని అందుకు చింతిస్తున్నానని,అందరూ అన్యదా భావించి వివాహానికి విచ్చేసి మా ఆతిథ్యాన్ని స్వీకరించాలని మనవి చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం దేశానికే ఆదర్శవంతం

## - ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి కితాబు

## - 14వ వార్డులో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ





మదనపల్లె (ప్రజా సీమ) ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం దేశానికే ఆదర్శమని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) కితాబునిచ్చారు.బుధవారం 14వ వార్డులోని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగూర్‌వలి మాట్లాడుతూ అవ్వ,తాతలు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల జీవితాలకు భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లను రూ.4,6,15 వేలకు పెంచారన్నారు.ఇక కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు.ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు.ఇక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రంలోకి పెట్టుబడులు పెద్దసంఖ్యలో వస్తున్నాయని, పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి సాధిస్తోందని కొనియాడారు.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని,అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తూ,సీఎం సహాయనిధి చెక్కులు అధిక మొత్తంలోమంజూరుచేయించారని ప్రశంసించారు. కూటమి పాలనలో ఏపీ,మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధిలో సరికొత్త పుంతలు తొక్కాలని ఆకాంక్షించారు.

# ముస్లిం మైనార్టీల హక్కులు కోసం ఐక్యవేదిక కృషిచేస్తుంది

**- ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర సలహాదారుడు డాక్టర్ ఎస్.కె.బాషా స్పష్ట**

**- ముస్లిం ఐక్యవేదికలోకి రావాలని యువతకి ఆహ్వానం**



మదనపల్లె (ప్రజా సీమ) ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర సలహా దారుడిగా డాక్టర్ ఎస్.కె. బాషా నునియమించడం జరిగింది.గతంలో ఆయన అన్నమయ్య జిల్లా గౌరవ సలహాదారులుగా మరియు అన్నమయ్య,కడప జిల్లాల గౌరవ అధ్యక్షులుగా సేవలు అందించారు.బుధవారం స్థానిక అగర్త వీధిలో గల ముస్లిం ఐక్య వేదిక కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి,రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సయ్యద్ ఖలీల్ ఆదేశాల మేరకు డాక్టర్ ఎస్.కె బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీలేరు నియోజకవర్గానికి చెందిన అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సమీరుద్దీన్,కడప అన్నమయ్య జిల్లాల సలహా దారులు ఎస్.బాబా ఫక్రుద్దీన్ లు హాజరయ్యారు.అదేవిధంగా మదనపల్లి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఎస్ నాసిర్ బాషా,నియోజక వర్గం జాయింట్ సెక్రటరీగా పి.అజ్మతుల్లా ఖాన్,నియోజకవర్గం యువ జన విభాగం అధ్యక్షులుగా ఎస్.ముజీబ్ లను ఐక్యవేదికలొకి కండువాలు వేసి ఆహ్వానించి,బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కే బాషా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మరియు నియోజకవర్గాలలో ముస్లిం ఐక్యవేదికను బలోపేతం చేయడం కోసం యువతను భాగస్వాములు చేస్తూ బాధ్యతలు అప్పగించడం జరుగుతోందని తెలిపారు.ముస్లిం మైనార్టీల హక్కులను సాధించు కోవడానికి,ప్రభుత్వం నుండి మైనార్టీలకు అందే సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించి,వారిని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.అన్ని పార్టీలు ఎన్నికల సమయంలో ముస్లిం మైనార్టీలకు అనేక వాగ్దానాలు గుప్పిస్తూ,గెలిచిన తర్వాత వాటిని అమలు చేయడాన్ని విస్మరించడం జరుగుతోందని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో ముస్లిం ఐక్యవేదిక ద్వారా చైతన్య పరిచి ముందుకు తీసుకెళ్లేలా జాగృతం చేస్తామని పేర్కొన్నారు.మైనార్టీలకు దుల్హన్ పథకం అమలు కోసం మరియు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలకు ఎటువంటి ప్రయోజనాలు పొందవచ్చు,ఎంతమంది లబ్ధి పొందరో అవగాహన కల్పిస్తామని తెలిపారు.మైనార్టీలకు సబ్సిడీ రుణాలు,విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందేలా చూడడంపైన ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు.మదనపల్లె నుండి ఉర్దూ అకాడమీ వైస్ చైర్మనుగా పఠాన్ ఖాదర్ ఖాన్ ను నియమించడం పట్ల ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక వ్యక్తిగా ఉర్దూ భాష అభివృద్ధికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.రాష్ట్రంలో ద్వితీయ అధికారిక భాషగా ఉర్దూను మరింత బలోపేతం చేసి ప్రాచుర్యంలోకి తీసుకు రావాలని కోరారు.సయ్యద్ సమీరుద్దీన్ మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలో ఉత్సాహవంతులైన యువతను ఐక్య వేదికలో భాగస్వామ్యం చేస్తూ వారికి బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా డాక్టర్ ఎస్.కె బాషాకు జిల్లాల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి పదోన్నతి కల్పించడంపైన హర్షం వ్యక్తం చేశారు.డాక్టర్ ఎస్.కే బాషా ఆదేశాల మేరకు ఐక్యవేదికను మరింత ముందుకు తీసుకెళ్లడానికి జాతిని అభివృద్ధి చేయడం కోసం తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ సమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# మంచి చేసేందుకే కూటమి ప్రభుత్వం

రాజంపేట్;(ప్రజా సీమ) :మంచి చేసేందుకే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రతినెలా క్రమం తప్పక పెన్షన్లు ఒకటవ తేదీ తెల్ల వారుజామునే అధికారులు,నాయకులు కలిసి పంపిణీ చేస్తున్నామని జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ తెలియజేశారు.బుధవారం రాజంపేట పట్టణ నడిబొడ్డున ఉన్న సాతపల్లి లో ఉదయం పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కొల్లి రెడ్డయ్య నాయుడు,బూత్ ఇంచార్జి జడ శివ కుమార్,కట్టా సునీల్.. పెంచలయ్య..సెక్రటరీ లు నరసింహా.. అశోక్..రాజేష్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఉప్పరపల్లెలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన చమర్తి

**- టీడీపీ నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ**





సిద్ధవటం (ప్రజా సీమ ): సిద్ధవటం మండలం ఉప్పరపల్లె గ్రామపంచాయతీ ఉప్పరపల్లి గ్రామంలో రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు బుధవారం మధ్యాహ్నం రాజంపేట తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ నివాసం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది చామర్తి మాట్లాడుతూ శ్రీ ఒంటిమిట్ట కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలియజేశారు శ్రీ కోదండరామ స్వామి కళ్యాణానికి విచ్చేయు భక్తులకు ఇలా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమం అని వారు తెలియజేశారు స్థానిక నాయకులు రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు నిత్యపూజ స్వామి దేవస్థానం చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు వారు మాట్లాడుతూ శ్రీ ఒంటిమిట్ట కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం రాజంపేట తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందని ఆ ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆశీస్సులు సుబ్బమ్మకు నిండుగా ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ సందర్భంగా కోటపాటి సుబ్బమ్మ మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ను శాలువా సత్కరించి పూలమాల వేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వేణు గోపాల్, బషీర్, స్థానిక నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నేర రహిత సమాజమే లక్ష్యం

**- వినూత్న టెక్నాలజీతో నేరగాళ్లపై కఠిన చర్యలు- డ్రోన్ కెమెరాలతో డేగ కన్ను**

**- స్మార్ట్ పోలీసింగ్‌కు పెద్దపీట. - గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయం.**

**-నేర నియంత్రణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెచ్చరిక**





మదనపల్లి,(ప్రజా సీమ) అన్నమయ్య జిల్లాలో నేరాల నియంత్రణే పరమావధిగా, ప్రజల భద్రత విషయంలో రాజీ పడకుండా పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలని, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'నెలవారీ నేర సమీక్షా సమావేశం'లో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు యంత్రాంగం అనుసరించాల్సిన కీలక వ్యూహాలను వివరించారు. నిషేధిత ప్రాంతాలు, పాడుబడిన భవనాలు మరియు జనసంచారం తక్కువగా ఉండే చోట్ల డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచాలని ఎస్పీ సూచించారు. పేకాట, కోడిపందాలు మరియు బహిరంగ మద్యపానం వంటి చట్టవ్యతిరేక పనులను అరికట్టడానికి ఈ సాంకేతికతను ముమ్మరంగా వాడాలన్నారు. మత్తు పదార్థాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని, గంజాయి మూలాలను వెలికితీసి జిల్లాను 'గంజాయి రహిత జిల్లా' గా మార్చాలని పిలుపునిచ్చారు. పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలని స్పష్టం చేశారు.మహిళలు మరియు విద్యార్థినుల భద్రతపై రాజీ పడకూడదని,'శక్తి బృందాలు' క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు. శక్తి యాప్ మరియు 112 అత్యవసర నంబర్ల నుండి వచ్చే కాల్స్‌కు తక్షణమే స్పందించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే 'బ్లాక్ స్పాట్స్'ను డీఎస్పీ స్థాయి అధికారులు స్వయంగా సందర్శించి, నెల రోజుల్లోగా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠినంగా వ్యవహరించి, జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులను సాంకేతిక పరిజ్ఞానంతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేయాలి. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి.పోలీసుల పర్యవేక్షణ లోపం వల్ల కోర్టులో కేసులు వీగిపోతే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి , రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, జిల్లాలోని సీఐలు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఘనంగా నిజామ్ ఖాన్,అదీబా తరన్నుంల వలీమా ఫంక్షన్

**- హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్**



మదనపల్లె (ప్రజా సీమ) ఎస్.బషీర్ ఖాన్,నయీం ఖాన్ ల ఆత్మీయ ఆహ్వానం మేరకు బి.కొత్తకోట పిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన వలీమా వేడుకలకు మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బషీర్ ఖాన్ ఆద్వర్యంలో రెడ్డి సాహెబ్ కు సాదర స్వాగతం పలికి పూలమాలలు,దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.వేదికపై నూతన వధూవరులు ఎస్.నిజామ్ ఖాన్,అదీబా తరన్నుం లకు రెడ్డీ సాహెబ్ శుభాకాంక్షలు తెలియజేసి,ఆశీర్వదించారు.వలీమా వేడుకలకు విచ్చేసిన బంధుమిత్రుల యోగక్షేమాలు తెలుసుకుని,సరదాగా గడిపారు.ఈ సందర్భంగా రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ వలీమా ఫంక్షన్ చాలా బాగా జరిగిందని,ప్రముఖులు రాకతో ఫంక్షన్ హాల్ నందు సందడి వాతావరణం నెలకొందన్నారు.రెడ్డి సాహెబ్ తోపాటు మహమ్మద్ అలీ,శ్రీనివాసులు తదితరులు వలీమాకి హజరయ్యారు.

# జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### -జిల్లా సమీక్షా మండలి సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్









మచిలీపట్నం: ఏప్రిల్ 01 : జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్ధవంతంగా చేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర కార్మిక,కర్మాగారాలు, బాయిలర్లు, వైద్య బీమా సేవల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి జిల్లా సమీక్షా మండలి సమావేశం నిర్వహించి అధికారులతో సమీక్షించారు. సమావేశంలో ప్రధానంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, జిల్లా నీటియాజమ్య సంస్థ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, వ్యవసాయం, రహదారులు భవనాలు తదితర శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు, సమస్యలు చర్చించారు.సమావేశంలో గుడివాడ, పామర్రు నియోజకవర్గాల శాసన సభ్యులు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి వారి నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాలని మంత్రులు, అధికారులను కోరారు. సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి సంబంధించి మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, శాఖల వారీ పురోగతి అంశాలపై మంత్రి సమీక్షించారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను సమయానికి పూర్తి చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, అందుకు అనుగుణంగా జిల్లా స్థాయిలో అధికారులు జవాబుదారీతనంతో, చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని మంత్రి పేర్కొన్నారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం జనాభా 58 శాతం ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు కేవలం 46 శాతం వనరులు మాత్రమే దక్కాయని, దీనివల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.

తెలంగాణకు ఎక్కువ లబ్ధి చేకూరగా, ఆంధ్రప్రదేశ్ అనేక రంగాల్లో వెనుకబడిందన్నారు. రాష్ట్రానికి సుమారు రూ.3.28 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ, అందులో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం, పన్నులు, ఇతర వనరులు ప్రధానంగా జీతాలు, వడ్డీల చెల్లింపులకే సరిపోతున్నాయని తెలిపారు. ఇదే సమయంలో సంక్షేమ పథకాలు కూడా కొనసాగించాల్సిన అవసరం ఉందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం, అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఇది ఇవ్వాలి, అది ఇవ్వాలి అని ప్రజలు భావిస్తారని, అయితే అందుకు అవసరమైన వనరులు ఎక్కడి నుంచి వస్తాయో కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పులు చేయడం లేదా ఆస్తులు అమ్మడం వంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే రాష్ట్ర వనరులను పెంచడం, పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం అత్యవసరమన్నారు. దక్షిణ భారతదేశంతో పోలిస్తే రాష్ట్ర తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉందని, తెలంగాణలో అది సుమారు రూ.3.84 లక్షలు ఉండగా, మన రాష్ట్రం ఇంకా ఆ స్థాయికి చేరాల్సి ఉందన్నారు. జిల్లాలో కూడా అభివృద్ధి అవకాశాలు విస్తారంగా ఉన్నాయని, వాటిని సమర్ధంగా వినియోగించుకుంటే తలసరి ఆదాయాన్ని మరింత పెంచవచ్చన్నారు.జిల్లాలో ఆక్వాకల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, హార్టికల్చర్, పామాయిల్ తోటలు వంటి రంగాల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. పోర్టు ఏర్పాటుతో పరిశ్రమల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని, దీనివల్ల ఉపాధి, ఆదాయం, స్థూల ఆర్థికాభివృద్ధి పెరుగుతాయని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీచర్లు, పోలీసులు, గ్రూప్-2 పరీక్షల ద్వారా దాదాపు 30 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని, ప్రైవేట్ రంగంలో కూడా సుమారు 6 లక్షల ఉద్యోగాలు కల్పించగలిగామని, మొత్తం 20 లక్షల మందికి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వంటి కార్యక్రమాలకు సంవత్సరానికి సుమారు రూ.35 వేల కోట్లు, తల్లికి వందనం పథకం ద్వారా పిల్లలకు రూ.15 వేలు చొప్పున అందించేందుకు సుమారు రూ.10 వేల కోట్లు ఖర్చవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, చేనేత కార్మికులకు 200, 500 యూనిట్ల ఉచిత విద్యుత్, మత్స్యకార భరోసా వంటి పథకాలను ప్రభుత్వం సమర్ధంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకాలన్నీ ప్రజలకు పక్కాగా, పారదర్శకంగా, అర్హులందరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లా సమీక్షా మండలి సమావేశాల్లో కొన్ని శాఖల పనితీరు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని, కొంత నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు మరింత చురుకుదనం ప్రదర్శించి, క్షేత్రస్థాయిలో సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా ఆర్డబ్ల్యూఎస్, ఇతర సంబంధిత విభాగాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే మోటార్లు, జనరేటర్లు వినియోగించి ట్యాంకులు నింపే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అదేవిధంగా ఇరిగేషన్ శాఖ డ్రైనేజీలలో పూడిక తీత, నిర్వహణ పనులు, రహదారులు భవనాలు శాఖ రోడ్ల పనులు, పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణ మౌలిక వసతుల పనులు ఈ రెండు నెలల్లో పూర్తి చేయాలని సూచించారు. మే, జూన్ నెలల తర్వాత వర్షాకాలం ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున, ఈ వేసవిలోనే పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ప్రాంగణ ఎంపికలు





ఏప్రిల్ 1,(గుడివాడ):స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో విశ్వభారతి స్కూల్స్, గుడివాడ వారు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించగా కెమిస్ట్రీ భోదనకు ఎం.ఎస్సీ. కెమిస్ట్రీ విద్యార్ధులు 9 మంది మరియు పరిపాలనా విభాగంలో పని చేయుటకు ఎం.బి.ఎ. నుంచి 10 మంది విద్యార్ధులు మొత్తం 19 మంది విద్యార్థిని, విద్యార్ధులు ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ప్లేస్ మెంట్ ఆఫీసర్ వి.నాగేంద్ర కుమార్, ఎం.ఎస్సీ. కెమిస్ట్రీ డిపార్టుమెంటు విభాగాధిపతి కె. సుభాషిణి మరియు ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్ ఎం.బి.సువర్చల విద్యార్థిని, విద్యార్ధులకు ఆఫర్ లెటర్స్ అందజేసి అభినందనలు తెలియజేసారు.

## విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి



ఏప్రిల్ 1, ముదినేపల్లి : విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. మండలంలోని వడాలి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్.ఎం.ఎం.ఎస్ 2025-26 సంవత్సరానికి ఉపకార వేతనాలు అర్హులైన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం వి ప్రభుదాస్ అధ్యక్షతన విద్యార్థులు గవిరి కుష్యాంత్ ఈశ్వర్ , సింగవరపు జయంత్ , గుణపు స్నిగ్ధ , అనగాని అవని వసంతకుమారి , కోలా సమశ్రీ , అట్ల కోలా సమశ్రీ అట్ల జ్యోత్స్నశ్రావణి , శొంఠి యనన్వి , మొర్త లక్ష్మీ భవాని లను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఉపాధ్యాయులు దండే అనిల్ కుమార్ , కె నరసింహారావు లను సన్మానించారు సర్పంచ్ మరీదు దుర్గా శ్రీ హనుమంతు , ముదినేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలకలపల్లి నాగరాజు , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ప్రకటించాలి

### -మదర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు



ఏప్రిల్ 1, రెడ్డిగూడెం: భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన సమతా వాది, మహానేత బాబు జగజీవన్ రామ్ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న" ప్రకటించాలని మదర్ సర్వీస్ సొసైటీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు కేంద్ర ప్రభుత్వానికి పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ కేంద్రమంత్రిగా,ఉప ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో దేశానికి ఎనలేని సేవలో అందించారని ఆయన కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను బలపరచడంలో జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అపూర్వం అని ఆయన సేవలను కొనియాడారు. ఇలాంటి మహనీయుడికి ఇప్పటివరకు భారతరత్న ప్రకటించకపోవడం చాలా బాధాకరం అని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. జగ్జీవన్ రామ్ సేవలను గుర్తించి తక్షణమే భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని డాక్టర్ మల్లాది ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. మహానేతల సేవలను గౌరవించడం ద్వారా సమాజానికి స్ఫూర్తి కలిగించవచ్చని, బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వడం సమాజానికి ఒక గొప్ప సందేశమని సామాజిక కార్యకర్త డాక్టర్ మల్లాది ప్రసాదరావు పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బాబు జగజ్జీవన్ రావు కి భారతరత్న ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాకరవాయి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట: ఏప్రెల్ 1, : జగ్గయ్యపేట నియోజకవర్గంలో గల వత్సవాయి మండలం కాకరవాయి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. తదుపరి వత్సవాయి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. అనంతరం కాకరవాయి గ్రామ సర్పంచి శ్రీమతి గుర్రం సత్యవతి రామారావు పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, గ్రామ సొసైటీ చైర్మన్ ఏపూరి నాగ శ్రీను, చిట్టూరి సుభాష్, బొల్లా వెంకటేశ్వరరావు, నంబూరి శ్రీనివాసరావు, చావా శాంతబాబు, ఉయ్యూరి అప్పారావు, చిట్టూరి రమేష్, కృష్ణవేణి,బొల్ల శంకరరావు, తేలపుట్ట వెంకటేశ్వర్లు అలాగే వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదములు



దర్శి, ఏప్రిల్ 1 : ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కృషి వల్లే ఇదంతా సాధ్యమయింది. లిసీఎం చంద్రబాబు గారికి కృతజ్ఞతలు. బి గొట్టిపాటి లక్ష్మీ. 2024 జూన్ 2 నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. అమరావతికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాష్ట్ర రాజధానిగా అమరావతి అజేయం....ఇకపై ఎవ్వరూ ఒక్క ఇంచుకూడా అమరాతిని కదల్చలేరు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి ఇంచార్జ్ దర్శి నియోజకవర్గం.

# ఆరోగ్యం

## మహిళలకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఏ వయస్సులో ఎక్కువ ఉంటుందో తెలుసా?




ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా చాలామంది గుండెపోటుతో మరణిస్తున్నారు. కొంతమంది అయితే మొదటిసారి గుండెపోటు రావడంతోనే చనిపోతున్నారు. ధమనుల్లో కొవ్వు పేరుకుపోయి గుండెకు రక్తప్రవాహం తగ్గిపోయి గుండెపోటు వస్తుంది. అయితే ఈ పరిస్థితిని పూర్తిగా నయం చేయలేకపోయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యల ద్వారా నియంత్రించవచ్చు. అయితే గుండెపోటు గురించి తాజాగా ఓ షాకింగ్ విషయం బయటికొచ్చింది. మెనోపాజ్ తర్వాత మహిళలకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందట. సాధారణంగా లైఫ్ స్టైల్ లో మార్పులు, స్మోకింగ్, ఆహారం విషయంలో అశ్రద్ధ వంటి కారణాలు గుండె పోటు ముప్పుని పెంచుతాయని మనందరికీ తెలిసిందే. అయితే ఈ ప్రమాద కారకాలు మగవాళ్ల కంటే ఆడవాళ్ల గుండె ఆరోగ్యంపైనే మరింత తీవ్రమైన ప్రభావం చూపుతుందని ఓ అధ్యయనంలో తేలింది. చికాగోలో జరిగిన అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ వార్షిక సమావేశంలో బయటపెట్టిన కొత్త పరిశోధనలు షాకింగ్ ఫలితాలను బయటపెట్టాయి. దాదాపు 11 ఏళ్ల పాటు.. 1 లక్షా 75వేల మంది పెద్దలపై పరిశోధకులు అధ్యయనం చేశారు..ఇందులో 60శాతం మంది మహిళలే ఉన్నారు. అధ్యయనం ప్రారంభం అయ్యే సమయానికి ఎవ్వరికీ ఏ విధమైన గుండె జబ్బులు లేవు. పరిశోధకులు వారి బాడీ మాస్ ఇండెక్స్ (%దీవీ×%), రక్తపోటు, స్మోకింగ్ అలవాటు, ఫుడ్, శారీరక శ్రమ, నిద్ర, రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలు వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. పురుషులతో పోలిస్తే మహిళలు సరైన స్థాయిలో ఆహారం తీసుకునే విషయంలోనూ, రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్, రక్తపోటు అదుపులో ఉంచుకునే విషయంలోనూ ముందున్నారు. కానీ శారీరక శ్రమ చేసే విషయంలో మాత్రం కొంచెం వెనుకబడ్డారు. అంటే మహిళలు కొన్ని గుండె సంబంధిత ప్రమాద కారకాలను నియంత్రణలో ఉంచుకున్నప్పటికీ, తగినంత వ్యాయామం చేయకపోవడం వారిని ప్రమాదంలోకి నెట్టేస్తోంది. మంచి ఆరోగ్య కొలమానాలు ఉన్నప్పటికీ ఎక్కువ ప్రమాద కారకాలు ఉన్న మహిళలు, అలాంటి ప్రమాద కారకాలే ఉన్న పురుషులతో పోలిస్తే గుండె సంబంధిత తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం గణనీయంగా ఎక్కువగా ఎదుర్కొంటున్నారని తేలింది. డయాబెటిస్, రక్తపోటు వంటి కొన్ని ప్రమాద కారకాల వల్ల మహిళలు పురుషుల కంటే ఎక్కువ ప్రతికూల ప్రభావాలు ఎదుర్కొనే అవకాశం ఉంది. దీనివల్ల వారిలో మరణాల రేటు పెరగడానికి, గుండె ఆరోగ్యం క్షీణించడానికి దారితీస్తుంది. అంతేకాకుండా రుతువిరతి అంటే పీరియడ్స్ ముగిసే సమయంలో, గర్భధారణ సమయంలో వచ్చే సమస్యలు, మానసిక ఒత్తిళ్లు కూడా మహిళల్లో గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. రుతువిరతి తర్వాత అంటే సుమారు 55 సంవత్సరాల వయస్సులో మహిళలకు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటుందని చికాగో హార్ట్ అండ్ వాస్కులర్ స్పెషలిస్ట్‌లలో కార్డియాలజిస్ట్ డాక్టర్ రోహిత్ అన్నారు.

## మొరాకో స్పెషల్ చికెన్ టాగిన్..




చికెన్ తో అనేక రకాలు వెరైటీలు తయారుచేయవచ్చు. మనదేశంలో అయితే కొన్ని వెరైటీలు చాలా పాపులర్. అదేవిధంగా అనేక పాత వంటకాలకు చాలా ప్రసిద్ధి చెందిన మొరాకో దేశంలో చికెన్ తో చేసే ఓ రెసిపి ఒక్కసారి తింటే జన్మలో మర్చిపోలేని విధంగా ఉంటుంది. అక్కడివాళ్లు ఈ వంటకాన్ని చికెన్ టాగిన్ అని పిలుస్తుంటారు. నిమ్మకాయలు, ఆలివ్ లను ఉపయోగించి తయారుచేసే మొరాకో స్పెషల్ చికెన్ టాగిన్ ను మీ ఇంట్లోనే ఈజీగా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

చికెన్ టాగిన్ తయారీకి కావలసిన పదార్థాలు -చికెన్ ముక్కలు -కుంకుమ పువ్వు -వెల్లుల్లి -అల్లం పొడి -జీలకర్ర పొడి -నిమ్మకాయ -కొత్తిమీర -పార్స్లీ ఆకులు -కారం -ఉప్పు -పసుపు -ఉల్లిపాయ -ఆలివ్స్ -ఆయిల్.

చికెన్ టాగిన్ తయారీ విధానం

-ముందుగా ఓ కప్పులో కొద్దిగా కుంకుమ పువ్వు వేసి అందులో వేడి నీళ్లు పోసి 10 నిమిషాలు నానబెట్టాలి. -తర్వాత రెండు నిమ్మకాయలను ముక్కలుగా కట్ చేసి అందులోని పల్ప్ ని తీసి దానిని సన్నగా తరగి పక్కన పెట్టుకోండి. నిమ్మ తొక్కను కూడా పక్కన పెట్టుకోండి. -తర్వాత పార్స్లీ ఆకులను(కొత్తిమీరలాగే ఉండే మరో రకం ఆకు),కొత్తిమీర ఆకులను సన్నగా తరిగి పెట్టుకోవాలి. -తర్వాత పొట్టు తీసిన వెల్లుల్లిని సన్నగా తరుగుకోవాలి. -తర్వాత ఓ పెద్ద బౌల్ లో తరిగిన పార్స్లీ, కొత్తిమీర, వెల్లుల్లి తరుగు, నిమ్మ తరుగు, జీలకర్ర పొడి, అల్లం పొడి , కారం, నానబెట్టిన కుంకుమపువ్వు నీరు, ఆలివ్ ఆయిల్ కొద్దిగా వేసి మొత్తం బాగా కలపాలి.

-ఆ బౌల్ లోనే శుభ్రంగా కడిగి చికెన్ తొడ ముక్కలను (కావాలనుకుంటే ఇతర కోడి భాగాల ముక్కలు వేసుకోవచ్చు)వేసి మసాలాలన్నీ బాగా పట్టించి పైన మూతపెట్టి 1 గంటసేపు లేదా రాత్రంతా ఫ్రిడ్జ్ లో పెట్టుకోండి. -తర్వాత రెండు ఉల్లిపాయలను సన్నగా తరుగుకోవాలి. -తర్వాత ఓ బౌల్ లో కొద్దిగా ఆలివ్ ఆయిల్ పోసి అందులో ఉల్లిపాయ తరుగు వేయాలి. దీని మీద కొద్దిగా ఉప్పు, పసుపు చల్లి దీనిమీద కొన్ని మసాలాలు పట్టించిన చికెన్ ముక్కలు వేసి మూతపెట్టి 1 గంట సేపు పక్కనపెట్టుకోవాలి. -తర్వాత స్టవ్ మీద బౌల్ లో ఉంచిన ఉల్లిపాయలు, చికెన్ ముక్కలను ఓ గిన్నెలో వేసి 15-20 నిమిషాలు మీడియం మంట మీద ఉడికించుకోవాలి. -చికెన్ ముక్కలలో నుంచి నీరు వచ్చేదాకా ఉడికించిన తర్వాత మంటను తగ్గించి ముక్కలు ఉడికేదా ఉడికించాలి. -తర్వాత అందులో నిమ్మరసం కొద్దిగా, ఆలివ్స్, ముందుగా పక్కనపెట్టుకున్న నిమ్మ తొక్కలు చికెన్ ముక్కలపై పెట్టాలి. -ఈ సమయంలోనే ఉప్పు,కారం కావాలి అనుకుంటే యాడ్ చేసుకోవాలి. -గ్రేవీ చిక్కబడేంతవరకు ఓ 15 నిమిషాలు ఉడికించుకోవాలి. అంతే చికెన్ టాగిన్ రెడీ. దీనిని రోటీ,బ్రెడ్, చపాతీ వంటి వాటితో తింటే అద్భుతంగా ఉంటుంది.

తెలుగు వంటలు

## మిగిలిపోయిన అన్నంతో ఆలూ రైస్..



సాధారణంగా మన ఇళ్లల్లో అన్నం మిగిలిపోతే దానిని పులిహోరగానో లేదా టమాటో రైస్ గానే తయారుచేస్తుంటారు. మిగిలిపోయిన అన్నంతో చేసే వీటి రుచి అద్భుతంగా ఉంటుంది. అయితే మిగిలిపోయిన అన్నంతో చేసే ఆలూ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? అబ్బో అదిరిపోతుందంతే. ఉంటే మిగిలిపోయిన అన్నంతో చేసుకోవచ్చు లేదంటే మామూలు అన్నంతో కూడా ఇది చేసుకోవచ్చు. దీనిని క్షణాల్లో రెడీ చేసుకోవచ్చు. లంచ్ బాక్సుల్లో పెట్టుకోడానికి లేదా ఇంటికి ఎవరైనా సడెన్ గా అతిథులు వచ్చినప్పుడు చేయడానికి పర్ఫెక్ట్ వంటకం ఇది. మిగిలిపోయిన అన్నంతో ఆలూ రైస్ ఎలా తయారుచేసుకోవాలో ఇప్పుడు చూద్దాం. ఆలూ రైస్ తయారీకి కావలసిన పదార్థాలు -బంగాళదుంప -అన్నం -ఉల్లిపాయ -టమాటో -కారం -జీలకర్ర పొడి -కొత్తిమీర -పుదీనా -అల్లం -పెరుగు -నిమ్మ రసం -ఉప్పు -ఆయిల్ -కరివేపాకు

ఆలూ రైస్ తయారీ విధానం -ముందుగా మిక్సీ గిన్నెలో 6 వెల్లుల్లి, అర ఇంచు అల్లం ముక్కలు, 3 పచ్చిమిర్చి ముక్కలు, ఒక చిన్న కొత్తిమీర కట్టని కాడలతో సహా వేయాలి,అందులోనే 1 చిన్న పుదీనా కట్ట, 3 టేబుల్ స్పూన్ల పెరుగు, అర చెక్క నిమ్మరసం,రుచికి తగినంత ఉప్పు వేసి కొద్దిగా నీళ్లు పోసుకుంటూ మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోవాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో 3 టేబుల్ స్పూన్ల ఆయిల్ పోసి వేడి చెయ్యండి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత 2 బంగాళదుంపల చెక్కులు తీసి కట్ చేసి ముక్కలు వేసి లేత బంగారు గోధుమ రంగులోకి వచ్చేదాకా వేయించాలి. -తర్వాత అందులో 1 ఉల్లిపాయ చీలికలు వేసి మెత్తబడనివ్వాలి. ఇందులోనే 1 రెబ్బ కరివేపాకు కూడా వేసి వేయించాలి. -తర్వాత అందులో కట్ చేసిన 1 టమాటో ముక్కలు వేసి టమాటోలపైన స్కిన్ మెత్తబడే వరకు వేయించండి. -టమాటోలు మగ్గుతున్న సమయంలోనే అందులో అర టీస్పూన్ కారం, అర టీస్పూన్ జీలకర్ర పొడి వేసి వేపండి. -మసాలాలు బాగా వేగిన తర్వాత ముందుగా గ్రైండ్ చేసి ఉంచుకున్న పేస్ట్ వేసి నీరు ఇగిరిపోయి చిక్కబడేంతవరకు కలుపుతూ వండండి. -తర్వాత అందులో మిగిలిపోయిన అన్నం లేదా పొడి పొడిగా వండుకున్న అన్నం వేసి కలపండి. -మంటను పెద్దగా ఉంచి రైస్ ను కలుపుతూ ఉండండి. అంతే నిమిషాల్లోనే ఆలూ రైస్ రెడీ. ఆలూ రైస్ ప్రయోజనాలుమిగిలిన అన్నంతో తయారుచేసే ఆలూ రైస్ రుచికరమైనదే కాకుండా ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది. ఇందులో ఉపయోగించే బంగాళాదుంపలు, బియ్యం రెండూ శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు, అలాగే కొన్ని ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలను కలిగి ఉంటాయి. బంగాళాదుంపలలో విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ ఉంటాయి. చల్లారిన అన్నంలో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది, ఇది ఒక రకమైన ఫైబర్, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది.

## ఇంట్లో ఏమీ లేకున్నా ఒక్క టమాటో ఉంటే చాలు.. అదిరిపోయే కుర్మా చేసుకోవచ్చు, ఎలా అంటే?



కొన్ని కొన్ని సందర్భాల్లో ఇంట్లో ఎలాంటి వస్తువులు లేనప్పుడు పచ్చి కారంతో అన్నం తింటూ ఉంటాము. ఆ సందర్భంలో అవి కూడా రుచిగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి అంత మంచిది కాదు అని చెప్పుకోవచ్చు. అలాగే చాలా మంది బ్యాచిలర్స్‌కి వంట ఎలా చేసుకోవాలో కూడా తెలియదు. దీని కారణంగా వారు బయటి నుంచి ఆహారం తీసుకొచ్చి తిని.. అనారోగ్యం బారిన పడుతుంటారు. అలాగే డబ్బులు కూడా ఎక్కువగా ఖర్చు చేస్తుంటారు. అలాంటి వారికోసమే ఓ చక్కటి రెసిపీ తీసుకొచ్చాను. ఇది చాలా సులభంగా చేసుకోవచ్చు. ఇంట్లో కేవలం ఒక్క టమాటో ఉంటే సరిపోతుంది. అదే టమాటో కుర్మా రెసిపీ. దీని రుచి అమోఘంగా ఉంటుంది. అలాగే చేసుకోవడం కూడా అత్యంత సులభమైన విషయం. వంట వండుకోవడం రాని వ్యక్తులు కూడా దీనిని సులభంగా చేసుకుంటారు. ఆ రెసిపీకి కావాల్సిన ఐటమ్స్ ఏంటి? అనేది ఈ స్టోరీలో వివరించాము.. చూసి మీరూ ట్రై చేయండి.

టమాటో కుర్మా తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటి? టొమాటోలు - 2 (సన్నగా తరిగినవి) ఉల్లిపాయ - 1 (తరిగినది) కొబ్బరి తురుము - 1/4 కప్పు పచ్చిమిర్చి - 2 లేదా 3 (చీలికలుగా) అల్లం - అరకప్పు అంగుళం (తురిమినది) వెల్లుల్లి - 2 రెబ్బలు (తరిగినవి) ఆవాలు - 1/2 టీస్పూన్ జీలకర్ర - 1/2 టీస్పూన్ పసుపు - 1/4 టీస్పూన్ కారం - 1/2 టీస్పూన్ గరం మసాలా - 1/2 టీస్పూన్ ఉప్పు - రుచికి తగినంత నూనె - అవసరమైతే కొత్తిమీర - గుప్పెడు.

టమాటో కుర్మా తయారీ విధానం ఈ టమాటో కుర్మా తయారు చేసుకోవడం చాలా సులభం. ఇందుకోసం ముందుగా ఒక పాన్ తీసుకోవాలి. దానిని స్టవ్ మీద పెట్టి, అందులో నూనె వేసుకోవాలి. ఇప్పుడు బాగా వేడెక్కిన నూనెలో ఆవాలు, జీలకర్ర వేసుకోవాలి. అలాగే ఆ ఆవాలు, జీలకర్ర చిటపటాలాడేలా వాటిని వేయించుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో మనం ముందుగా సన్నగా తరిగి పెట్టుకున్న ఉల్లిపాయలు వేసుకోవాలి. అలాగే ఆ ఉల్లిపాయలు లేత బంగారు వర్ణంలోకి వచ్చేంత వరకు వాటిని బాగా ఫ్రై చేసుకోవాలి. ఉల్లిపాయలు బాగా ఫ్రై అయ్యాక.. అందులో అల్లం, వెల్లుల్లి ముక్కలు వేసుకోవాలి. ఆ తరువాత వాటి నుంచి పచ్చి పచ్చి వాసన అంతా బయటికి వెళ్లేలా వేయించుకోవాలి. తరువాత అందులో తరిగిన టొమాటోలు, పచ్చిమిర్చి, ఉప్పు వేసుకోవాలి. అవన్నీ బాగా మెత్తబడే వరకు బాగా ఉడికించుకోవాలి.

ఇప్పుడు అందులో పసుపు, కారం, గరం మసాలా కూడా వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత అందులో కొబ్బరి తురుము కూడా వేసుకొని కలుపుకొని, మరో రెండు లేదా మూడు నిమిషాల పాటు కలుపుకొని ఉడికించుకోవాలి. అవసరమైతే కొద్దిగా నీరు వేసి, కుర్మా సాస్‌లా తయారయ్యేలా చెయ్యండి. ఆ తరువాత దానిపై కొత్తిమీర చల్లి అలంకరించండి. అంతే ఎంతో రుచికరమైన వేడి వేడి టమాటో కుర్మా సిద్ధమైనట్లే.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# సినిమా న్యూస్



## క్రేజీ సినిమాలపై ఉస్తాద్ భగత్‌సింగ్ ఎఫెక్ట్!



ఒక్కరి కోసం తీసుకునే నిర్ణయాలు ఎంతో మందిని ఎఫెక్ట్ చేస్తాయంటారు. అది -ఉస్తాద్ భగత్‌సింగ్- విషయంలో అక్షరాలా నిజమైందా? అంటే నిజమైందని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. వివరాల్లోకి వెళితే..పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఐదేళ్ల క్రితం అంగీకరించిన మూవీ -ఉస్తాద్ భగత్ సింగ్-. 2021లో -భవదీయుడు భగత్‌సింగ్- పేరుతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. కొత్త కథ, పవన్‌ని దృష్టిలో పెట్టుకుని హరీష్ శంకర్ ప్రత్యకంగా రాసుకున్న కథతో చేయాలనుకున్నారు. ఆ తరువాత స్టోరీ మారింది..టైటిల్ కూడా -భవదీయుడు భగత్‌సింగ్- కాస్తా -ఉస్తాద్ భగత్‌సింగ్-గా మారింది. 2022 డిసెంబర్‌లో దీన్ని స్టార్ట్ చేశారు. పవన్ కల్యాణ్ ఏపీ రాజకీయాల్లో బిజీగా ఉన్న కారణంగా ఆయన డేట్స్ వీలుని బట్టి షూటింగ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా సినిమాని పూర్తి చేసి 2026 మార్చి 26న రిలీజ్ చేయాలని డేట్ ఫిక్స్ చేశారు. రామ్ చరణ్ -పెద్ది- రిలీజ్ డేట్ మార్చి 27. బాబాయ్ సినిమా వస్తుండటంతో అబ్బాయ్ -పెద్ది- రిలీజ్‌ని టీమ్ ఏప్రిల్ 30కి మార్చేసింది. ఇక్కడే అసలు కథంతా మొదలైంది. -ఉస్తాద్ భగత్‌సింగ్-, పెద్ది రిలీజ్ అయిపోతే సాఫీగా తమ తమ సినిమాలని వరుసగా థియేటర్లలోకి తీసుకురావచ్చని చిన్న సినిమాలు, టైర్ టు హీరోల సినిమాలు ప్లాన్ చేసుకున్నాయి. -ఉస్తాద్ భగత్‌సింగ్- సడన్ ఎంట్రీతో వీటీ ప్లాన్ మొత్తం మారి తలకిందులైపోయింది. -పెద్ది- రిలీజ్‌ని బట్టి థియేటర్లలోకి తమ సినిమాలని కూడా తీసుకొచ్చేయాలని అఖిల్ -లెనిల్-, నిఖిల్ స్వయంభు, నాగచైతన్య వృషకర్మ, వరుణ్ తేజ్ -కొరియన్ కనకరాజు-, సాయి ధరమ్ తేజ్ -సంబరాల ఏటిగట్టు- వంటి టైర్ 2 హీరోల సినిమాలతో పాటు చిన్న సినిమాలు కూడా గట్టిగానే ప్లాన్ చేసుకున్నాయి. ప్రమోషన్స్‌ని కూడా పక్కా ప్రణాళికతో సిద్ధం చేసుకున్నాయి. అయితే వాటన్నింటి ప్లానింగ్‌కు -ఉస్తాద్ భగత్‌సింగ్- భారీ ఎఫెక్ట్ ఇచ్చిందని చెబుతున్నారు. అంతే కాకుండా -ధురంధర్ 2- కూడా తీవ్ర ప్రభావాన్ని చూపించిందని ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. సమ్మర్ బరిలో నిలవాలని చాలా మంది హీరోలు తమ సినిమాలని సిద్ధం చేసుకుని రిలీజ్‌కు రెడీ అయిపోయారు. కానీ వారి ప్లానింగ్‌కు భారీ షాక్ ఇచ్చాయి ఉస్తాద్ భగత్‌సింగ్, ధురంధర్ 2.ఈ రెండు సినిమాల కారణంగా తెలుగులో టైర్ 2 హీరోల నుంచి చిన్న సినిమాల వరకు రిలీజ్‌లని వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. మార్చి 26న రావాలనుకున్న రామ్ చరణ్ -పెద్ది- ఏప్రిల్ 30కి వెళ్లిపోయింది. ఇప్పుడు అది కూడా కాదని, రిలీజ్ జూన్‌కు మారిందనే వార్తలు షికారు చేస్తున్నాయి.

## గ్రాజియా ఈవెంట్‌లో 'బమ్ డిగీ డిగీ' బ్యూటీ హొయలు..




'బమ్ డిగీ డిగీ' సాంగ్‌తో కుర్రకారు గుండెల్లో సెన్సేషన్ క్రియేట్ చేసిన సాక్షి మాలిక్ తాజాగా జరిగిన గ్రాజియా ఫ్యాషన్ అవార్డ్స్ 2026 వేడుకలో తళుక్కుమంది. ఈ ఈవెంట్ కోసం సాక్షి ఎంచుకున్న వైట్ అండ్ వైట్ అవుట్‌ఫిట్ అందరినీ మంత్రముగ్ధులను చేసింది. శ్వేత వర్ణపు దుస్తుల్లో దేవకన్యలా మెరిసిపోతుంటే కెమెరా కళ్లు అన్నీ ఈ బ్యూటీపైనే నిలిచిపోయాయి. ఫ్యాషన్ విషయంలో తనదైన ముద్ర వేయడానికి సాక్షి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఈ వేడుక మరోసారి నిరూపించింది. ముఖ్యంగా సాక్షి మాలిక్ ఇన్ స్టా వీడియోలో చూపిస్తున్న హొయలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఇలా కెమెరా ముందు ఫోజులివ్వడమే కాదు.. తన సింపుల్ స్టైల్ తో పరిసరాల్లో వెలుగులు నింపింది. సాక్షి రాకతో కెమెరా ఫ్లాష్‌లు ఆగకుండా మెరుస్తూనే ఉన్నాయి. ఈ యంగ్ బ్యూటీ గ్రేస్ ..ఆత్మవిశ్వాసం రెడ్ కార్పెట్ పై ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అందుకే నెటిజన్లు సైతం "సాక్షి కేవలం ఫోజులివ్వలేదు.. ఆ సీన్ మొత్తాన్ని వెలిగించేసింది" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. సాక్షి మాలిక్ తన కెరీర్ ప్రారంభంలో 'సోను కె టిటు కి స్వీటీ' సినిమాలోని స్పెషల్ సాంగ్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత మోడలింగ్ రంగంలో మ్యూజిక్ వీడియోస్ లో తన గ్లామర్‌తో తిరుగులేని పాపులారిటీ సంపాదించుకుంది. కేవలం గ్లామర్ మాత్రమే కాదు.. ఫిట్‌నెస్ విషయంలో కూడా ఈ బ్యూటీ ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. సోషల్ మీడియాలో లక్షలాది ఫాలోవర్లే తన క్రేజ్‌కు నిదర్శనం. ప్రస్తుతం సాక్షి మాలిక్ తన తదుపరి సినిమాల విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. 2026లో ఈ భామ రెండు బాలీవుడ్ ప్రాజెక్టులకు సంతకం చేసినట్లు సమాచారం. అందులో ఒకటి ప్రముఖ ప్రొడక్షన్ హౌస్ నిర్మిస్తున్న రొమాంటిక్ కామెడీ చిత్రం కాగా మరొకటి ఒక యంగ్ హీరో సరసన నటిస్తున్న యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్. కేవలం హిందీలోనే కాకుండా.. దక్షిణాది సినిమాల్లో కూడా ఎంట్రీ ఇవ్వడానికి సాక్షి ఆసక్తి చూపిస్తోంది. ఇప్పటికే కొన్ని టాలీవుడ్ నిర్మాణ సంస్థలు ఈ భామను సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నటిగా తనని తాను నిరూపించుకోవడానికి వైవిధ్యమైన పాత్రల కోసం ఎదురుచూస్తున్నట్లు సాక్షి పలు సందర్భాల్లో పేర్కొంది. కేవలం ఐటెం సాంగ్స్ కోసం.. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా.. పెర్ఫార్మెన్స్ కు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేయాలని భావిస్తోంది. ఈ ఏడాది సాక్షి మాలిక్ కెరీర్‌లో ఒక మలుపు కోసం ఎదురు చూస్తోంది.



## ఓయ్ హీరోయిన్‌ను తలపిస్తున్న లేడీ డైరెక్టర్.. ఆమె ఎవరు? బ్యాక్ గ్రౌండ్ ఏంటో తెలుసా?

కాలం మారుతున్న కొద్దీ ప్రేక్షకుడిలో అభిరుచి మారిపోతోంది. అందుకు తగ్గట్టుగానే అటు హీరోలు మాత్రమే కాదు హీరోయిన్లు కూడా తమ రూటు మార్చుకొని తమ ప్రతిభతో వివిధ రంగాలలో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ అంటే కేవలం గ్లామర్ పాత్రలకే అనే రోజులు ఎప్పుడో పోయాయి. కొంతమంది స్టార్ హీరోయిన్లు కూడా దర్శకత్వం వైపు అడుగులు వేస్తుంటే మరికొంతమంది ఇండస్ట్రీలోకి రావడమే దర్శకులుగా అవతారం ఎత్తుతున్నారు. అలా స్టార్ట్..కెమెరా.. యాక్షన్ అంటూ మెగా ఫోన్ పట్టుకొని కెప్టెన్ ఆఫ్ ద సినిమా బాధ్యతలను స్వీకరించి లేడీ డైరెక్టర్స్ గా తమ టాలెంటును ప్రూవ్ చేసుకోవడానికి సిద్ధం అయిపోతున్నారు. అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో ఇప్పటికే సుధా కొంగర, గీతు మోహన్ దాస్, నందిని రెడ్డి, నీరజ కోన లాంటి లేడీ దర్శకులు చిత్ర పరిశ్రమలో తమ అద్భుతమైన దర్శకత్వ మెలకువలతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. అలాంటి వారిలో ఇప్పుడు అందరి దృష్టిని ఆకట్టుకున్న మరో లేడీ డైరెక్టర్ మానస శర్మ. ప్రస్తుతం నిహారిక నిర్మాణంలో మానసా శర్మ దర్శకురాలిగా చేస్తున్న చిత్రం రాకాస. హారర్ , కామెడీ ఫాంటసీతో ప్రేక్షకుల ముందుకు ఏప్రిల్ మూడవ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది . ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి రాకాస సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఇందులో ఎల్లో కలర్ చుడీదార్ ధరించి కళ్ళకు గ్లాసెస్ పెట్టుకొని చాలా అమాయకంగా అందరి దృష్టిని ఆకట్టుకుంది డైరెక్టర్ మానస శర్మ. అందం , అభినయం, అమాయకత్వంతో పాటు చురుకైన మాట తీరుతో అందరిని ఆకట్టుకుంది. తెలుగుదనం ఉట్టిపడేలా ఉన్న ఈ అమ్మాయిని చూసి ప్రతి ఒక్కరు ఓయ్ సినిమా హీరోయిన్ షామ్లీలా ఉంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓయ్ సినిమా హీరోయిన్ షామ్లీల ఉన్న మానస శర్మ బ్యాక్ గ్రౌండ్ ఏంటి? ఇంతకుముందు ఏం చేసింది ? ఎక్కడి నుంచి వచ్చింది? అనే విషయాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మానస శర్మ శ్రీకాకుళం జిల్లా నుంచి ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది . మొదట రచయిత్రిగా తన కెరియర్ను ప్రారంభించింది మానస శర్మ. అలా తొలిసారి షార్ట్ ఫిలిమ్స్ కి రచయితగా పనిచేసేది. ఆ తర్వాత 2024 సెప్టెంబర్ 12న సోనీ లీవ్ లో స్ట్రీమింగ్ కి అందుబాటులోకి వచ్చిన బెంచ్ లైఫ్ అనే వెబ్ సిరీస్ ద్వారా దర్శకురాలిగా, రచయితగా ఇండస్ట్రీకి పరిచయమైంది. ఇక్కడ విశేషం ఏమిటంటే ఈ సిరీస్ కి కూడా నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మించడం గమనార్హం. అందం, అమాయకత్వంతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న మానస శర్మ ఇప్పుడు రాకాస చిత్రంతో ట్రెండ్ సెట్టర్ గా నిలుస్తుందా అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. ఏదిఏమైనా సింపుల్ స్టైల్ తో షామ్లీలా ఉంది అనే ఒక కారణంతో ఒక్కసారిగా ట్రెండింగ్ లోకి వచ్చేసింది మానస శర్మ.. మరి రాకాస సినిమాతో మరింత పాపులారిటీని దక్కించుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## బన్నీ బర్త్ డే ట్రీట్.. ప్లాన్ ఎలా ఉందంటే?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ బర్త్ డే (ఏప్రిల్ 8) అభిమానులకు ఒక పండుగలాంటిది. ఆ రోజు ఆయన నటిస్తున్న సినిమాల నుంచి ఏదో ఒక భారీ అప్డేట్ వస్తుందనే ఆశతో ఫ్యాన్స్ ఎదురుచూస్తుంటారు. ముఖ్యంగా టీజర్, గ్లింప్స్ వంటి విజువల్ ట్రీట్స్ కోసం భారీ ఎక్స్పెక్టేషన్స్ కనిపిస్తుంటాయి. అయితే ఈసారి మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో వీడియో అప్డేట్ ఉండకపోవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బన్నీ, ప్రముఖ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ జోనర్ లో భారీ సినిమా చేస్తున్నారు. ఆ చిత్రం బన్నీ కెరీర్ లో అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ గా అంత భావిస్తున్నారు. ఆ సినిమా నుంచి బన్నీ బర్త్ డే సందర్భంగా గ్లింప్స్ లేదా టీజర్ విడుదల అవుతుందని అభిమానులు ఆశించినప్పటికీ, ఆ అంచనాలకు బ్రేక్ పడినట్టే కనిపిస్తోంది. తాజాగా ప్రముఖ నిర్మాత బన్నీ వాసు ఆ విషయంపై క్లారిటీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, "నాకు తెలిసినంత వరకు బన్నీ పుట్టినరోజున ఎలాంటి వీడియో కంటెంట్ విడుదల చేసే ఆలోచన చిత్ర యూనిట్ కు లేదు. ఈసారి టైటిల్ అనౌన్స్మెంట్ తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల అవుతుంది" అని వెల్లడించారు. స్పెషల్ మూవీ కనుక స్పెషల్ ప్లాన్ తో మూవీ టీమ్ ఉందని, అందుకే విజువల్ ట్రీట్ ఇప్పుడు లేదని చెప్పారు. అయితే ఆ సినిమా బన్నీ కెరీర్ లో చాలా స్పెషల్ కావడంతో మేకర్స్ జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma